క్లుప్తంగా

గౌడ ఐక్య సాధన సమితి ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గౌడ ఐక్య సాధన సమితి కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌడ సంఘం అధ్యక్షుడిగా భీమగాని సంతోష్, గౌరవ అధ్యక్షుడిగి కోటగిరి సత్యం, ఉపాధ్యక్షులుగా భీమగాని చేతన్, మడిపల్లి నర్సింహులు, బండపల్లి మహేష్, ప్రధాన కార్యదర్శిగా ఆరె పాండు, కోశాధికారి దూడల సాగర్, సహాయ కార్యదర్శులుగా మిట్లపల్లి భాస్కర్, రాజు, సలహాదారులుగా బూరి రమేష్, భాగయ్య, కాలేందర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, బాలరాజు, సుధాకర్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా చొక్కారెడ్డి



నియామక పత్రాన్ని అందజేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్

భూదాన్‌పోచంపల్లి : బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మేకల చొక్కారెడ్డి నియమిస్తూ ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చొక్కారెడ్డి మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడిగా రాజు

భువనగిరి రూరల్ : బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన వల్దాస్ రాజు కాళభైరవను నియమిస్తూ ఆదివారం బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పక్కీరు రాజేందర్‌రెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బీజేవైఎం మండల అధ్యక్షుడిగా మార్క శివ



రాజాపేట : మండల కేంద్రంలో బీజేవైఎం మండల కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల కమిటీని బీజేపీ మండల అధ్యక్షుడు దాచపల్లి రాజు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు బీజేవైఎం మండల అధ్యక్షుడిగా మార్క శివ, ఉపాధ్యక్షుడిగా ఐరేణి శ్రీధర్, కోల శ్రీను, ఉప్పరి కిరణ్, కార్యదర్శులుగా కోయ మధు, వట్టెం శ్రీకాంత్‌లను నియమించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సిద్దేశ్వర్, మేకల రమేష్ పాల్గొన్నారు.

జిల్లా కార్యవర్గ సభ్యులుగా సముద్రాల శ్రీను

ఆలేరురూరల్: ఆలేరు పట్టణానికి చెందిన సముద్రాల శ్రీనివాస్ బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ ఆదివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండెల సుభాష్, దశరథ, జహంగీర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కమిటీలో ఇద్దరికి చోటు



వనం అంజయ్య



దావనూరి వెంకటేశం

రామన్నపేట : బీజేపీ జిల్లా కమిటీ సభ్యులుగా రామన్నపేటకు చెందిన వనం అంజయ్య, దావనూరి వెంకటేశంలను నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ఆదివారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

టెట్ ఫీజు తగ్గించాలి

ఆలేరురూరల్ : పెంచిన టెట్ ఫీజును వెంటనే తగ్గించాలని పీవైఎల్, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడీ కుమార్, జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, చిరబోయిన బాలకృష్ణ, మంగళిపల్లి శివ, కృష్ణ, మధు పాల్గొన్నారు.

రామన్నపేట : టెట్ పరీక్ష ఫీజును ప్రభుత్వం తగ్గించాలని బీఆర్ఎస్‌వీ జిల్లా నాయకుడు జెట్టి శివప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం పరీక్ష ఫీజును పెంచడంతో పరీక్ష రాసే అభ్యర్థులపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

శంకుస్థాపనకే పరిమితం..

- కోటమర్తి – అడ్డగూడూరు బీటీరోడ్డు పనులకు రెండేళ్ల క్రితమే భూమి పూజ
- నేటికీ ప్రారంభం కాని పనులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



బీటీరోడ్డు నిర్మాణానికి వేసిన శిలాఫలకం



కోటమర్తి నుంచి అడ్డగూడూరు వరకు ఉన్న మట్టి రోడ్డు

అడ్డగూడూరు : మండలంలోని కోటమర్తి – అడ్డగూడూరు రోడ్డు పనులు శంకుస్థాపనకే పరిమితమయ్యాయి. ఈ రోడ్డు నిర్మాణానికి రెండేళ్ల క్రితం ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన ఫేజ్ -3 లో రూ.2కోట్ల 22 లక్షల నిధులతో 3.5 కిలోమీటర్ల వరకు బీటీరోడ్డు , 0.5 కిలోమీటర్ సీసీరోడ్డు నిర్మాణ కోసం నిధులు మంజూరయ్యాయి. దీంతో అప్పటి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసి రెండేళ్లు గడుస్తున్నా రోడ్డు పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. ఈ రోడ్డు పూర్తయితే అడ్డగూడూరు మండల కేంద్రం నుంచి కోటమర్తి మీదగా సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలానికి రాకపోకలు సాగించడానికి సులువుగా ఉంటుంది.

అధ్వానంగా మట్టిరోడ్డు

కోటమర్తి నుంచి 3.5కిలోమీటర్ల వరకు ఉన్న మట్టి రోడ్డు పూర్తిగా ధ్వంసమై అధ్వానంగా మారింది. వర్షాకాలమైతే ఈ రోడ్డంతా బురదమయంగా మారి నడవలేని పరిస్థితి ఉంటుంది. అధ్వానంగా మారిన ఈరోడ్డు గుండా ప్రయాణించలేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డంతా అధ్వానంగా మారడంతో చిర్రగూడూరు నుంచి చౌలరామరం మీదుగా అడ్డగూడూరు మండల కేంద్రానికి రావడానికి 10 కిలోమీటర్ల అదనంగా తిరిగి రావాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



“కోటమర్తి నుంచి అడ్డగూడూరు మండల కేంద్రం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడానికి రెండు సంవత్సరాలు క్రితం శంకుస్థాపన చేశారు. అధికారులు , కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో రోడ్డు పనులు ముందుకు సాగడం లేదు. మండల కేంద్రానికి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి బీటీ రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుతున్నాం.

– పాశం విష్ణువర్ధన్ ,కోటమర్తి

త్వరలో పనులు ప్రారంభిస్తాం



“కాంట్రాక్టర్ అగ్రిమెంట్ కాల పరిమితిలో పనులు పూర్తి చేయలేకపోయారు.దీంతో అగ్రిమెంట్ పొడగింపు కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపడం జరిగింది. అగ్రిమెంట్ పొడగింపునకు ఉత్తర్వులు అందగానే బీటీరోడ్డు పనులు ప్రారంభిస్తాం.

– శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఏఈ, అడ్డగూడూరు

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి



సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

భువనగిరి రూరల్ : కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చుక్క కృష్ణ, మండల అధ్యక్షుడు చీరిక సురేష్ రెడ్డి అన్నారు. మండలంలోని తుక్కాపురం, బీఎన్ తిమ్మాపురం, హన్మాపురం, ముత్తిరెడ్డిగూడెం గ్రామాల్లో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీ ఓట్ల కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్, బీజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూర్గు మణికంఠ గౌడ్, కంఠం కిషోర్, బానాల బాలస్వామి, తోటకూర వెంకటేశ్ యాదవ్, మాణిక్యం రెడ్డి, ఎనబోయిన మహేష్, భువనగిరి సిద్దులు గౌడ్, రవి, బబ్బూరి సురేష్ గౌడ్, జ్ఞానేశ్వర్, రత్నపురం శ్రీకాంత్, అరవింద్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక..

మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన పలువురు బీజేపీఅసెంబ్లీ కన్వీనర్ చిక్క కష్ణ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కోసన్ వినయ్, మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వైభవంగా ధ్వజారోహణం



ధ్వజారోహణంలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంలోని లక్ష్మీ నారాయణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ధ్వజారోహణం, బలిహరణం, గరుడ ముద్ద కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంకం వినోద్, రావుల మోహన్‌రెడ్డి, సంతోష, కౌన్సిలర్ మోటె రజిత రాజు, ధర్మకర్తలు మోటె మహేశ్, సుధీర్, మురళి, బాబు, నాగయ్య, సుభాష్, ముత్యాలు, రాములు, బాలాజీ, పొనమోని కావ్య, వంగూరి బాలకృష్ణ, పాపని ముత్యాలు, వెంకటేశం, శివకుమార్, జినుకల కుమార్, మూశం శ్రీను, చెరుకు శ్రీకాంత్, జినుకల శ్రీకాంత్, బోడ సత్యనారాయణ, గణేశ్, చేరాల శ్రీకాంత్, మహేందర్‌రెడ్డి, చేరాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వలిగొండ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వలిగొండ : మండల కేంద్రంలోని ప్రగతి జూనియర్ కళాశాలలో చదువుకున్న 2008- 10 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం చదువునేర్పిన గురువులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యాదయ్య , అధ్యాపకుడు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, వెంకటేష్, దేవేంద్ర చారి, రమేష్, జ్యోత్స్న మల్లికార్జున్, రాములు, విద్యార్థులు వంగాల ఉదయ్, నవీన్, మైపాల్, వినోద్, దుర్గ మహేశ్వరి, కె మమత, జ్యోతి, విజయలక్ష్మి, జ్యోతి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి డిగ్రీ కళాశాలలో



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, పూర్వ విద్యార్థులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి డిగ్రీ కళాశాలలో 1997 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పంటలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలి



రామన్నపేట : ఎండిన వరిచేలను పరిశీలిస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు



చౌటుప్పల్ : ఎండిన వరి పొలాలను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

రామన్నపేట : పంటపొలాలు ఎండిపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పక్కీరు రాజేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం నిధానపల్లి, బోగారం గ్రామాల్లో ఎండిన వరిచేలను పరిశీలించి మాట్లాడారు. మండలకేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిచేలు ఎండిన రైతులకు ఎకరాకు రూ. 30వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఏలె చంద్రశేఖర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్ జిల్లాకార్యదర్శి తాటిపాముల శివక్రిష్ణ, కొప్పుల యాదిరెడ్డి, కమిటీ సభ్యులు వనం అంజయ్య, దావనూరి వెంకటేశం,అక్కెనపల్లి సైదులు నాయకులు తెల్జూరి రాములు, దూడల భిక్షం, మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, గుండాల అంజయ్య, జంగిలి సత్యనారాయణ, మిర్యాల రాజ్‌కుమార్, తాటిపాముల లింగస్వామి, గుంటోజు క్రిష్ణమాచారి, బోనగిరి వెంకటేష్, మద్దెపురి ఐలయ్య, కమ్మంపాటి శివరంజన్, సురేష్, నరేష్, శివకుమార్, జంగిలి కోటిలింగం, రాపర్తి గణేష్, కడారి వెంకటేశం పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం అందజేయాలి

చౌటుప్పల్ : పంట ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పక్కీరు రాజేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పంతంగి, అంకిరెడ్డిగూడెం గ్రామాల్లో ఆదివారం బీజేపీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా ఎండిపోయిన పంటలను పరిశీలించారు. పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి ఎకరానికి రూ. 30వేల పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఫసల్‌భీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎలా తప్పించుకోవాలనే ఆలోచనతో కుంటిసాకులు చెబుతున్నారని ఆరోపించారు. కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు మునగాల మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య, మండల, మున్సిపల్ అధ్యక్షులు చినుకని మల్లేషం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, నాయకులు దాసోజు భిక్షమాచారి, ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, బోయ ఇందిర, బాతరాజు సత్యం, కంది లక్ష్మారెడ్డి, గట్టు మొగులయ్య, భాస్కర్, వంశీ, శ్రీనివాస్‌రెడ్డి, పాండు, వెంకటేశం, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కుమ్మరుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

తుర్కపల్లి: కుమ్మరుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మండల కుమ్మర సంఘం మండల అధ్యక్షుడు జివిలికపల్లి ఆంజనేయులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కుమ్మర సంఘం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కుమ్మర్లను ఓటర్లుగానే చూస్తుందని వారి సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం దారుణమన్నారు. మండల కేంద్రంలో కుమ్మర సంఘానికి పక్కా భవనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, అయిలయ్య, మల్లేశం, శివరాములు, బాల్‌రాజు, సత్యనారాయణ, రాజయ్య, బాలక్రిష్ణ, ధశరధ, రవి, కళ్యాణ్ కొండల్, రాములు, నర్సింహులు, క్రిష్ణ, ఆనంద్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మట్టల పండుగ



మోత్కూరు : మట్టలతో ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు



రామన్నపేటలో..

మోత్కూరు : పట్టణంలోని గాంధీనగర్ కాలనీలోని కార్మెల్ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం మట్టల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ బాకి పరంజ్యోతి, సంఘ సభ్యులు బాకి సుశీల, పేతురు పూలమ్మ, నరసింహ, వనజ, కిష్టయ్య, దీనమ్మ, ముత్తయ్య, కృపమ్మ, యాదగిరి, రేణుక, సామేలు, చిన్న, రవి, రాములు, కృష్ణ, సంపూర్ణ, దేవకమ్మ, లలిత పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో ఆదివారం పామ్‌సండే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మట్టలను పట్టుకుని కాలనీల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రేపాల ప్రకాష్‌గుప్తా, ప్రభువరకుమార్, కె.అబ్రహంకుమార్, హెజికా, కె.మేరీజాన్, ఎ.సువర్ణ, జానకమ్మ, సుజాత, సునీత, కృపారాణి పలువురు నాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామ శివారులో గల శ్రీ రంగనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం స్వామివారి కళ్యాణం అంగరంగవైభవంగా నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తాజా మాజీ సర్పంచ్ కుర్మిండ్ల దామోదర్ గౌడ్ తెలిపారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

భూదాన్‌పోచంపల్లి : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగబోయిన సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని జిబ్లక్‌పల్లి గ్రామంలోని చైతన్య గ్రామర్‌స్కూల్ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ట్రస్మా మండల అధ్యక్షుడు వంగూరి పాండు, పాఠశాల ప్రిన్సిపల్ పంతంగి భాస్కరాచారి, ఇన్‌చార్జ్ శ్రవన్ కుమార్, ఉపాధ్యాయులు ప్రియాంక, రుక్మిణి, కళ్యాణి, పద్మ, సుజాత, సరిత, వనిత, మనీషా, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

రంగుల పండుగకు అంతా సిద్ధం



భువనగిరిటౌన్ : పట్టణంలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న రంగులు



సంస్థాన్‌నారాయణపురం : కాముడి దహనం నిర్వహిస్తున్న గ్రామస్తులు

భువనగిరిటౌన్ : హోలీ పండుగకు జిల్లా ప్రజలు ఏర్పాట్లు చేసుకున్నారు. మార్కెట్‌లో రంగులు, రంగుల పిచికారీ చేసే వస్తువులు విక్రయిస్తున్నారు. ఒకప్పుడు నిమ్మ, కుంకుమ, పసుపు, బిల్వపూలు, పత్రాలతో తయారు చేసిన రంగులు చల్లుకునేవారు. ఇప్పుడు కృత్రిమ రంగులు వచ్చాయి. ప్రకృతి సిద్ధంగా తయారు చేసిన రంగులను వాడాలని పర్యావరణవేత్తలు చెబుతున్నారు.

ఘనంగా కాముడి దహనం

సంస్థాన్ నారాయణపురం : హోలీ పండుగను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఆదివారంరాత్రి కాముడి దహనం ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పుళ్లతో ఇంటింటికి తిరుగుతూ పిడకలు, బియ్యం, కలప సేకరించినారు. అనంతరం కాముడికి పూజలు చేసి దహనం చేశారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం



మాట్లాడుతున్న బీసు చందర్‌గౌడ్

ఆత్మకూరు(ఎం): ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే కరువు ఏర్పడిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశంను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరె భిక్షపతి, నాయకులు పంజాల వెంకన్న, గడ్డం దశరథ గౌడ్, సోలిపురం ఉపేందర్‌రెడ్డి, కోరె వెంకన్న, బూడిద శేఖర్, కోరె బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా బీజేపీకి అండగా నిలవాలి

ఆత్మకూరు(ఎం): దేశాభివృద్ధి కోసం బీజేపీకి అండగా నిలవాలని బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అన్నారు. ఆదివారం మండలంలోని మొరిపిరాలలో వివిధ పార్టీలకు చెందిన యువకులు బీజేపీలో చేరారు. కేంద్రంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభున్నతి కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యకర్తలంతా బీజేపీ గెలుపుకోసం సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారి సత్యనారాయణ, పైళ్ల ప్రశాంత్‌రెడ్డి, లోడి మహేష్, బండ రాములు, ముప్పిడి సాయి, మల్లెపూల సైదులు, అనిల్, రఘుపతిరెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న సైదులుగౌడ్

చౌటుప్పల్ : గ్రామీణ కళల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామీణ కళల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి సైదులుగౌడ్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరిరక్షణ సమితి తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది మాదిరిగానే గ్రామీణ కళల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని కచ్చీరు వద్ద వేడుకలు నిర్వహిస్తామన్నారు. వేడుకల్లో అధిక సంఖ్యలో ప్రజలు, పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. గ్రామీణ కళల పరిరక్షణ సమితి అధ్యక్షుడు పోలోజు శ్రీధర్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రతినిధులు ఎరుకల మల్లేష్, వీసం చంద్రారెడ్డి, దొడ్డి రాములు, సందగళ్ల సతీష్, చింతకింది అంజయ్య, వెంకటేశం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రంగన్నకు నివాళి

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో కామ్రేడ్ రంగన్న ఆలియాస్ దేవన్న (మొరిగాడి మైసన్నగౌడ్) వర్ధంతి సభను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోహన్‌రావు, సలీం, మహేష్‌గౌడ్, శీలం స్వామి, నకిరేకంటి చిట్టిబాబు, సిద్దిరాజు, శ్రీశైలం, సునీత, పద్మ, జీవన్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని బీసీకాలనీకి చెందిన గజ్జెల శివకు చిన్ననాటి మిత్రులు అండగా నిలించారు. ఆదివారం శివ కుటుంబసభ్యులకు రూ. 20వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో విమల, మహేశ్వరి, భాగ్య, చెవగోని రమేష్, శేఖర్‌రెడ్డి, లింగస్వామి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని జాల గ్రామానికి చెందిన కేశపురం లత మృతి చెందింది. ఆదివారం జాల మైసమ్మతల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ. 20వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, ఉప సర్పంచ్ నర్సింహులు, పున్‌రాజ్ సింగ్, సుశీల, కనకయ్య, వెంకటయ్య, బాలాచారి, కొన్యాల మల్లారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, బీకాం సింగ్, ఆంజనేయులు, హిమ్మత్‌సింగ్, బాలకనకయ్య, కిష్టయ్య, నర్సింహా రెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

నియామకపత్రం అందజేత

వలిగొండ : బీజేపీ కార్యవర్గ సభ్యుడిగా శ బచ్చు శ్రీనివాస్‌ను నియమిస్తూ ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీఎన్ రెడ్డి, ఏలే చంద్రశేఖర్ , చందా మహేందర్ గుప్తా, లింగ స్వామి, కొప్పుల యాదిరెడ్డి, రాచకొండ కృష్ణ, సుదర్శన్ , కనతాల అశోక్ రెడ్డి, సత్తయ్య పాల్గొన్నారు.

నకిరేకంటి అశోక్‌కు సన్మానం

రామన్నపేట : ఇటీవల డాక్టరేట్ అందుకున్న నకిరేకంటి అశోక్‌ను ఆదివారం పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి లింగయ్య, ఇమామ్, గండూరి వెంకటేశ్వర్, మేడి మల్లేశం, మేడి నవీన్, మచ్చగిరి, సాత్విక్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ నిర్వాహకులు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ సోమవారం తెల్లవారుజామున స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్, సభ్యులు బుర్ర యాదయ్య, ఉయ్యాల అంజయ్య, బొల్లెపల్లి సీతయ్య, బీసు యాదగిరి, మొరిగాల రాజయ్య, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, రంగయ్య పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నకు ఎంపీ టికెట్ ఇవ్వాలి

మోత్కూరు : కాంగ్రెస్ పార్టీ తీన్మార్ మల్లన్నకు భువనగిరి ఎంపీ టికెట్ ఇవ్వాలని తీన్మార్ మల్లన్న టీమ్ మోత్కూరు మండల కోకన్వీనర్ చేడె ప్రవీణ్‌కుమార్ కోరారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతు పాత్ర పోషించిన తీన్మార్ మల్లన్నకు భువనగిరి ఎంపీ టికెట్ ఇవ్వాలన్నారు.